# దిత్వా తుఫాన్ తరువాత శ్రీలంకకు అత్యవసర HADR సహాయం అందించడం కోసం  ఆపరేషన్ సాగర్

డిసెంబర్ 01, 2025

శ్రీలంక వ్యాప్తంగా తీవ్రమైన వరదలు, ప్రాణనష్టం మరియు విస్తృత అంతరాయానికి కారణమైన దిత్వా తుఫాన్ నేపథ్యంలో, మనకు అత్యంత సమీప సముద్ర పొరుగు దేశానికి శోధన & రక్షణ మరియు మానవతా సహాయం మరియు విపత్తు ఉపశమనం (HADR) కార్యక్రమాలలో మద్దతును అందించడానికి భారతదేశం 28 నవంబర్ 2025 ను ఆపరేషన్ సాగర్ బంధును ప్రారంభించింది.

2. శ్రీలంక అధికారుల సహకారంతో, భారత ప్రభుత్వం తక్షణమే కొలంబోలోని రెండు భారతీయ నౌకాదళ నౌకల ద్వారా 9.5 టన్నుల అత్యవసర రేషన్‌ను అందించింది; టెంట్లు, టార్పాలిన్లు, దుప్పట్లు, పరిశుభ్రత కిట్లు, తినడానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలు, మందులు మరియు సర్జికల్ పరికరాలతో పాటు 31.5 టన్నుల సహాయక సామగ్రిని వాయు మార్గం ద్వారా రవాణా చేయడానికి భారత వాయుసేనకు చెందిన మూడు విమానాలను మోహరించింది, ఆన్-సైట్ శిక్షణ కోసం 5 వ్యక్తులతో కూడిన రెండు BHISHM క్యూబ్‌లను, మరియు రెస్క్యూ ప్రయత్నాలలో సహాయపడటానికి 80 వ్యక్తులతో కూడిన జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (NDRF) యొక్క ప్రత్యేక అర్బన్ సెర్చ్ మరియు రెస్క్యూ (USAR) బృందాలను ఏర్పాటు చేసింది; మరియు భారతీయ నౌకాదళ నౌక సుకన్య ద్వారా మరో 12 టన్నుల సహాయ సామాగ్రిని పంపించింది. మొత్తంగా 53 టన్నుల సహాయ సామాగ్రి అందించబడింది.

3. శ్రీలంక వాయు సేన సమన్వయంతో, INS విక్రాంత్ నుండి చేతక్ హెలికాప్టర్లు మరియు భారత వాయుసేన యొక్క MI-17 హెలికాప్టర్ల ద్వారా విస్తృతమైన రెస్క్యూ కార్యకలాపాలను నిర్వహించి, గర్భిణీ మహిళలు, శిశువులతో సహా వరదలలో చిక్కుకున్న వారిని మరియు తీవ్రంగా గాయపడినవారిని సురక్షిత ప్రదేశాలకు తరలించారు. రక్షించబడిన వారిలో శ్రీలంక, భారతదేశం, జర్మనీ, స్లోవేనియా, యునైటెడ్ కింగ్‌డమ్, దక్షిణ ఆఫ్రికా, పోలాండ్, బెలారస్, ఇరాన్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్ మరియు బంగ్లాదేశ్ జాతీయులు ఉన్నారు. శ్రీలంకలో తుఫాన్ కారణంగా తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాల్లో NDRF బృందాలు సెర్చ్-అండ్- రెస్క్యూ కార్యకలాపాలను  కొనసాగిస్తున్నాయి, మరియు వరదలలో దెబ్బతిన్న కుటుంబాలకు సహాయం అందించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలి.  ఇప్పటికీ ొనసాగుతున్న ఈ

సంయుక్త ఆపరేషన్ల ద్వారా 150 కంటే ఎక్కువ మంది వ్యక్తులు రక్షించబడ్డారు మరియు సహాయం పొందారు.

4. దిత్వా తుఫాన్ కారణంగా శ్రీలంకలో చిక్కుకున్న భారతీయ పౌరులను భారత వాయుసేన యొక్క ప్రత్యేక విమానాలు అలాగే వాణిజ్య విమానాల ద్వారా తరలించారు. శ్రీలంకలో చిక్కుకున్న 2000 కు పైగా భారతీయులను ఇప్పటికే స్వదేశానికి తీసుకు వచ్చారు.

5. భారతదేశం యొక్క 'నైబర్‌హుడ్ ఫస్ట్ పాలసీ మరియు విజన్ మహాసాగర్' మార్గనిర్దేశం ద్వారా భారతదేశం ఫస్ట్ రెస్పాండర్‌గా కొనసాగుతూ, ఈ క్లిష్ట సమయంలో శ్రీలంక ప్రభుత్వం మరియు ప్రజలకు సంఘీభావం అందిస్తూ వారి పక్షాన నిలిచింది,  మరియు కొనసాగుతున్న రక్షణ, రెస్క్యూ, మరియు ప్రారంభ పునరావాస కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉంది.

న్యూఢిల్లీ

డిసెంబర్ 01, 2025